
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్
శనివారం
6 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :



# వెళ్లిరావయ్యా.. బొజ్జ గణపయ్యా!



### వినాయకునికి వీడ్కోలు

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద వినాయక నిమజ్జన దృశ్యాలు. వెన్నెల వెలుతురులో గోదావరి ఒడికి చేరుతున్న గణనాథులు

- కాళేశ్వరం , సెప్టెంబర్ 06 (జనం సాక్షి)



వార్తలు లోపలి పేజీల్లో

## విద్యార్థుల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే
# మార్గదర్శకులు గురువులు

- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
- ఆకుతోట ఫంక్షన్ హాల్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాలు



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (జనం సాక్షి): తరగతి గదుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా వరంగల్ లోని ఆకుతోట ఫంక్షన్ హాల్లో శుక్రవారం మేయర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజలను చేసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ విద్యతోపాటు విలువైన జ్ఞానాన్ని నేర్పించేది గురువులని అన్నారు. బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురువుల స్థానం ఎంతో తెలియజేస్తుంది అన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది చదువు కాదు చదువు నేర్పించే గురువు అని అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే గురువుల మనకు జీవితం బోధిస్తారు అన్నారు. గురువు లేకుండా సమాజానికి మార్గం ఉండదని వారి జీవితాలే విద్యార్థులకు బోధనలుగా నిలుస్తాయని, గురువుల సేవలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. గురువుల తయారు చేస్తున్న విద్యార్థులే రేపటి డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలు నాయకులు దేశ సేవకులను అన్నారు.విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యా విధానంలో ఎన్నో వినూత్న మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఉపాధ్యాయుల నియామకం చాల్లల్లో మౌలిక సదుపాయాల కల్పన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెంటికన్నా ఎక్కువమంది పిల్లలు ఉన్న 571 గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. నాణ్యమైన భోజనం, యూనిఫామ్ లు, కొత్త డైట్ మెనూ, విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పేదలందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల వ్యయంతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తూ కొత్త విద్య యుగానికి నాంది పలుకుతున్నట్లు అన్నారు. డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని గుర్తు చేశారు . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల మిగతా 10లో..

## అడుగడుగునా పోలీస్

- 600ల మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు
- 350 సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో భారీగా నిఘా
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మెయిన్ 7లో

## సరస్సు వద్ద ఎలాంటి ఇబ్బందులు
# లేకుండా చూడాలి



- నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి
- భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు
- గణప సముద్రం సరస్సు వద్ద ఏర్పాట్ల పరిశీలన

గణపురం, సెప్టెంబర్ 05 (జనం సాక్షి) : సరస్సు వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గణపతుల నిమజ్జోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గణప సముద్రం సరస్సు వద్ద నిమజ్జనోత్సవ ఏర్పాట్లను గణపురం సిఐ కరుణాకర్ రావు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి రెస్క్యూ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జెన్ కో సౌజన్యంతో క్రేన్ సరస్సు వద్ద అందుబాటులో ఉంచామన్నారు. భక్తులు సంయమనం పాటించి విగ్రహాల నిమజ్జనం చేసుకోవాలని డిఎస్పి సూచించారు. అనంతరం భక్తులతో కలిసి గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. డీఎస్పీ వెంట ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య తదితరులు ఉన్నారు.

# గణపతి లడ్డూ వేలం రూ.36 వేల 116

## దక్కించుకున్న పిల్లల వీరన్న



**చెన్నారావుపేట, సెప్టెం బర్ 5 (జనం సాక్షి):** గణపతి లడ్డూ వేలం రూ.36 వేల 116 పలికింది. మండలంలోని జల్లి గ్రామంలో గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద నిర్వాహకులు శుక్రవారం లడ్డు వేలంను నిర్వహించారు. ఈ వేలంలో అదే గ్రామానికి చెందిన పిల్లల వీరన్న పాల్గొని రూ.36 వేల 116కు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతనికి శాలువా కప్పి లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపతి యూత్ అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తండ రమేష్, క్యాషియర్ వంగపండ్ల రాజు, గణపతి యూత్ సభ్యులు దేశెట్టి సురేష్, వంగపండ్ల పెద్దరాజు, నూనె శ్రీనాథ్, గందె అన్వేష్, జంపాల వీరన్న, బెల్లి అశోక్, మెండె విజేందర్, పోలిశెట్టి సతీష్, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా వివేకానంద యూత్ అసోసియేషన్ బాధ్యులు శుక్రవారం బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన నాంపల్లి చిన్న నరసయ్య అలియాస్ చిరు గత కొద్దిరోజుల క్రితం అకాల మరణం చెందాడు. గ్రామంలోని పోచమ్మ వాడ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటాల్ బియ్యంను మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు తండ రాజు గౌడ్, నాంపల్లి శ్రీకాంత్, తండ రమేష్, బస రోహిత్, నాంపల్లి రవి కుమార్, తండ సతీష్, రాదారపు వినయ్, రాదారపు రవివర్మ, ఇట్టబోయిన వినయ్, తండ తరుణ్, రజినీకాంత్, రనదీప్, నవీన్, వల్లాజీ మహేందర్, నూనె శ్రీనాద్, జక్క హర్షవర్ధన్, నూనె రాకేష్, నాంపల్లి బన్నీ, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షులు



**పర్వతగిరి సెప్టెంబర్ 05 :(జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త తోట సాయి తండ్రి తోట ( పాన్ షాప్ డబ్బా) వెంకన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదురుగా పాన్ షాప్ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు రోజు వారీగా నిన్న పని ముగించుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో హార్ట్ స్ట్రోక్ రావడంతో మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి పరిచి ఆర్థిక అందించారు. వారితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్, సీనియర్ నాయకులు సునీల్ రావు, సురయ్య, సురేందర్ రావు, సతీష్ రావు, రమేష్, తో పాటు కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం యువత ఆద్వర్యంలో ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 05 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలో ముస్లిం యువత ఆద్వర్యం లో ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు (మిలాద్ ఉన్ నబీ) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో తాటికొండ ముస్లింపెద్దలు మాట్లాడుతూ ఈ రోజు చాలా గొప్ప రోజు అని, ప్రవక్త ముహమ్మద్ ని స్ఫూర్తిగా తీసుకుని మంచి మార్గం లో నడవాలని కోర దం జరిగింది. యువకులు అందరూ కలిసి ఈ కార్యక్ర మంలో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో మగ్దూం అలీ, సలీం, ఖమర్, గాయాజ్, మొహసిన్ అమీర్ బాబా, ముజ్జు తదితరులు పాల్గొనడం జరిగింది.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సుందర్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5(జనం సాక్షి):** వరంగల్ లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ సత్కారం పొందినట్లు ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, నగర మేయర్ గుండు సుధారాణి, డిఇఓ రంగయ్య నాయుడు, జిల్లా సెక్టోరియల్ అధికారులు సుజన్ తేజ, డిసిఈబి సెక్రెటరీ కృష్ణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఎంఈఓ సరళ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందినట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేకమంది విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు ఎంపిక కావడంలో గైడ్ టీచర్ గా సుందర్ వ్యవహరించారన్నారు. ఉప్పరపల్లి పాఠశాలలోని సివి రామన్ సైన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు సైన్స్ విషయాలపై అవగాహన కల్పించడం తోపాటు పలు కృత్యాలను తయారు చేయించారన్నారు. గతంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ వరంగల్ జిల్లా శాఖ నుండి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము, డిజిటియు సంఘము నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము సుందర్ అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, మొగిలి, మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు ఆయనను అభినందించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

### ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** మండలంలోని 16 చింతల్ తండ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గుగులోతు నంద నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయనతోపాటుగుగులోతు నర్సు,బోడ స్వామి, శీను, బద్రుమాలోత్ కిషన్, మాలోత్ నరసింహ, మాలోత్ విజేందర్, గుగులోతు మణి, పవన్ లు శుక్రవారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కార్యదర్శి భూక్య నాయక్, ధన్సింగ్, శీను, శంకర్, కిషన్, తదితరులు, పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవీ ఆలయంలో సింగరేణి జీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఇతరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అయ్యగారు వినాయక స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## కమిషనర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న రవీందర్రావు



**పర్వతగిరి సెప్టెంబర్ 5: (జనం సాక్షి)** పర్వతగిరి మండలం రోలకల్ గ్రామానికి చెందిన గుజ్జ రవీందర్రావు గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నాడు. శుక్రవారం వరంగల్: ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక హత్య కేసులో 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, నేరస్థుడికి ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుజ్జ రవీందర్రావు వరంగల్ పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గుజ్జ రవీందర్రావు తమ అద్భుతమైన వాదనలతో, నేరస్తుడికి శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసులో ఆయన చేసిన కృషికి గాను, వరంగల్ పోలీస్ కమీషనర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం రవీందర్రావుకి మాత్రమే కాకుండా, ఆయన స్వగ్రామానికి కూడా గర్వకారణం. ఒక సాధారణ గ్రామం నుంచి వచ్చి, న్యాయ వ్యవస్థలో ఇంతటి పేరు ప్రఖ్యాతులు సాధించడం నిజంగా గొప్ప విషయం. ఆయన చేసిన కృషి, నిబద్ధత అందరికీ ఆదర్శం. ఈ కేసులో ఆయన సాధించిన విజయం, న్యాయానికి ఆయన ఎంతగా కట్టుబడి ఉన్నారో తెలుపుతుంది. ఈ విజయం ఆయన గ్రామానికి ఎంతో వన్నె తెచ్చింది. రోళ్ళకల్,నారాయణపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ, శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి దేశ ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ కి పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసునన్నారు. పేద ప్రజల గుండెల్లో నరేంద్ర మోడీ స్థిర స్థాయిగా గుర్తుండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై పాలకులు తప్పుడు ప్రచారం మానుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర



**చిట్యాల/మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు పై పాలకులు తప్పుడు ప్రచాం ం మానుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి రైతుల కు సకాలంలో యూరియా అందజేలని పిఏసిఎస్ సొసైటీ నుండి చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను గోసపుచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని విచారణ పేరుతో సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే అని అన్నారు .గత పది సంవత్సరాల ప్రభుత్వ కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ రైతులు ఎరువుల దుకాణాల ముందు గోస పడిన పరిస్థితి లేదన్నారు. కక్షపూరిత రాజకీయాలు మానుకొని, రైతులకు సకాలంలో యూరియాను అందజేసి, వెంటనే కెసిఆర్ పై సిబిఐ ఎంక్వయిరీ రద్దు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాజ్యలక్ష్మి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో బయోసైన్స్ సిఆర్టిగా పనిచేస్తున్న శ్రీరామ్ శెట్టి రాజ్యలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం వరంగల్ లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్య శారద, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, తోటి ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెను అభినందించారు.

# పూజారి సాంబయ్య గౌడ్ కు నివాళు

## లర్పించిన సిరిసిల్ల రాజయ్య



**పరకాల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మాజీ పార్లమెంట్ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య శుక్రవారం రోజున పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ పూజారి సాంబయ్య ఇటీవల మరణించారు వారి స్వగృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏంఏసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఇనగల రమేష్, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి రవి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు భాస్కర్, బొచ్చు అనంతరావు ,బొచ్చు జెమిని, దుప్పటి సదయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, యూత్ నాయకులు మంద వెంకటేష్ పాల్గొన్నారు.

# వైభవంగా గణ నాథుడి శోభాయాత్ర



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** నవరాత్రులు భక్తుల నుండి పూజలు అందుకున్న గణ నాథుడు నిమజ్జనానికి శోభాయాత్రగా శుక్రవారం బయల్దేరాడు. రామకృష్ణాపూర్ పట్టణంలో సుమారు 150 మండపాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు భక్తుల నుండి విశిష్ట పూజలు అందుకొని పట్టణ పుర వీధుల గుండా భక్తుల ఆటపాటలతో నృత్యాల నడుమ వైభవంగా గణపయ్యను నిమజ్జనానికి తీసుకెళ్లారు ఆయా మండపాల నిర్వాహకులు. స్థానిక రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుర వీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చిన వినాయకుడు రాజీవ్ చౌక్ వద్ద చివరి సారిగా భక్తులకు దర్శనమిచ్చి గోదావరి నదికి నిమజ్జనానికి వెళ్లాడు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద కళాకారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ ఎస్సై బందోబస్తు కల్పించారు. గణేష్ శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు, పలు స్వచ్ఛంధ సేవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్5 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. 9 రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స చేశారు. అనంతరం దగ్గర్లో ఉన్న వాగులు, చెరువులలో నిమజ్జనం చేశారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**పరకాల, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల చైర్మన్ శ్రీనివాస్ చారి, శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, తెలుగు టీచర్ ధనలక్ష్మి లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం అధ్యక్షులు మడికొండ ప్రశాంత్,అజయ్, విజయ్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి



**పరకాల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పరకాల లోని జామా మసీదు దగ్గరలో ఉన్న దారుల్ ఉలూమ్ రజయే ముస్తఫా రెసిడె న్షియల్ స్కూల్లో శుక్రవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. పవిత్రమైన పండుగను ఆనందంగా, భక్తి ప్రపత్తులతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్ -నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా నసీం అత్తర్, ఎండి అఫ్రోజ్, ఎస్కే ఆదిల్, ఎండి జిలాని,ఎండిహసన్, రెసిడెన్షియల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బజార్ లో వినాయకుని నిమజ్జనం కార్యక్రమం



**నర్సంపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు శివనగర్ రైతు బజార్ సమీపంలో ఏర్పాటుచేసిన వినాయకుడి నవరాత్రులు పూర్తి అయిన సందర్భంగా వినాయకుడి ఉద్వాసన పూజా కార్యక్రమం తదనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ ప్రారంభించారు.. గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక పూజ ఉద్వాసన, నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ స్థానిక నాయకులు వేల్పుల కన్నయ్య వేల్పుల శ్రీను, వేల్పుల సాంబయ్య, గుండెబోయిన శివకోటి, వేల్పుల సాయి తేజ్, పుట్టపాక లక్ష్మయ్య, మిరియాల ప్రభాకర్ రావు, బ్రాహ్మణ పెల్లి సుమన్, శ్రీరంగం వేణు, దోర్నాల శ్రీధర్, దోర్నాల సదానందం, బై కానీ రాజు, పాషికంటి రాజు, సంఘ రమేష్, ముకుంద రెడ్డి, కాగితపు వినోద్, అచ్చ కృష్ణ, ఇంద్రాల రమేష్, ఐలు బాలకృష్ణ స్థానికులు తదితరులు అనంతరం స్వామి వారి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించినారు.

# ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**పాలకుర్తి. సెప్టెంబర్ 05(జనంసాక్షి):** మండలంలోని మంచుప్పుల గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కాంగ్రెస్లో చేరిన వారిలో అందల సోమిరెడ్డి, కల్వగిరి యాకయ్య, కాకర్ల సైదులు, పాలడుగు ప్రశాంత్, జోగు శ్రీను, వక్కల వెంకన్న, మోటే గణేష్, వక్కల మల్లేష్, దాసరి యాకయ్య, అశోక్, వరికుప్పల రవి, యాదగిరి, సతీష్,బుడిగే మల్లయ్య ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆహర్నిశలు పని చేసే ప్రతి కార్యకర్తను కా పాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపాక సత్యనారాయణ. గిరగాని కుమారస్వామి, బండిపెల్లి వెంకన్న, ఉన్నారు.

# హైదరాబాద్ కు తరలిన జిపిఓలు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 05(జనంసాక్షి).** జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు (జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిచేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు ములుగు కలెక్టరేట్ కార్యాలయంనుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో జిల్లాకు సంబంధించిన 50 మంది జిపిఓ లు హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది



**నర్సంపేట సెప్టెంబర్ 5 ( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ సమీపంలోశుక్రవారం ఉదయం 6గంటలకు నర్సంపేట బస్టాండ్ యందు వేములవాడ బస్సు ముందుగా ఎక్కి దిగి మళ్ళీ హన్మకొండ బస్సు ఎక్కిన నర్సంపేట టౌన్ ఎన్జీవో కాలనీ కి చెందిన కీసర రజిత అనే ప్రయాణికురాలు మనీ పర్సు పోగొట్టుకుంది. డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు ఆమె మాట్లాడుతూ డ్రైవర్ సహకారంతో బస్టాండు కంట్రోలర్ మల్లికార్జున్ అట్టి పర్సు అందులో ఆధార్ కార్డు, 7200/-నగదు, రెండు బంగారు ఉంగరాలు అట్టి ప్రయాణికురాలకు అందజేయడం జరిగింది. ఆమె అన్నారు డిపో సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని అభినందించారు.

# చదువుతోనే సమాజంలో విలువ

## విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 05(జనంసాక్షి).** చదువుతోనే సమాజంలో విలువ ఉంటుందని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ నిర్వహణ కోసం జనని ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజా బుధవారం వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందించేందుకు జనని ఫౌండేషన్ అధినేత రాజా ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువుకొని లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకొని కన్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఏసిపి



**పరకాల, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** పరకాల పట్టణంలోని గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పరకాల ఏసిపి సతీష్ బాబు పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో సీఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమి షనర్ సుష్మా, ఎంపీడీవో ఆంజనే యులు, కుంకుమేశ్వర ఆలయ చైర్మ న్ రాజేశ్వర రావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, బొచ్చు బాబు, మున్సిపల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణపయ్య లడ్డూని వేలం పాటలో దక్కించుకున్న ప్రజావాణి రిపోర్టర్ జక్కుల మల్లికార్జున్



**భీమదేవరపల్లి సెప్టెంబర్:05(జనం సాక్షి)** వివేకానంద యూత్ అసోసియేషన్ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య30 ఏళ్లుగా నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే గణపతి నవరాత్రులు ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ పండుగ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతూ,ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అయితేశుక్రవారం రోజున గణపతిమండపంలో గణపతి లడ్డూ ప్రసాదం వేలం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేలంలోగ్రామస్థులు పోటీగా పాల్గొన్నారు. ఈ వేలంలో చివరకు ముల్కనూర్ ప్రజావాణి రిపోర్టర్ జక్కుల మల్లికార్జున్ రూ. 2,000లకు గణపయ్య లడ్డూను కైవసం చేసుకున్నారు. గణపతి లడ్డూ దక్కించుకోవడం నా అదృష్టం. మా కుటుంబానికి శుభం శాంతి తీసుకువస్తుంది అని కుటుంబ సభ్యులతో కలిసి జక్కుల మల్లికార్జున్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేద పండితుడు స్వామివారి ఆశీస్సులు అందిస్తూ,గణపతి నవరాత్రుల ప్రాముఖ్యతను వివరించారు. లడ్డూ ప్రసాదం గృహంలో శాంతి,సౌఖ్యం ఐశ్వర్యాలను కురిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. పలువురు గ్రామస్తులుమాట్లాడుతూజిఈ లడ్డూ వేలం గ్రామంలో ప్రతి సంవత్సరం ప్రత్యక్షమై పండుగ వాతావరణాన్ని సృష్టిస్తుందని దీని ద్వారా బొజ్జ గణపయ్య భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో ఒకచోట చేరతారని వివేకానందయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో అన్ని ఏర్పాట్లు చేస్తారని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు ఉడుత శ్రీనాథ్ మాట్లాడుతూ, గణపతి నవరాత్రులను గత 30 ఏళ్లుగా నిరంతరం నిర్వహించడం మా అదృష్టం. భవిష్యత్తులోనూ ఇలాంటి భక్తి కార్యక్రమాలు కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాద్,శ్రీధర్,శ్రీకాంత్,జగన్,సమ్మయ్య,గణేష్,లోకేష్,చరణ్,సుకృత్,శ్రీతిక్,విశ్రుత్,అనిరుద్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గోపినాథ్‌కు సత్కారం



**గూడూరు,సెప్టెంబర్05(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పాటి మీదిగూడెంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ కు,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జన్మదినం సందర్భంగా జరుపుకునేటువంటి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును గోపినాథ్ విద్యార్థులకు బోధిస్తున్నటువంటి తీరుతెన్నులు, సమాజసేవకు గాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చేతుల మీదుగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్న సందర్భంగా షీల్డ్, మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కారించినారు. గోపినాథ్ పిల్లలకు వినూత్న రీతిలో పాఠాలు బోధిస్తూ,చిన్ననాటి నుండే మనకు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి, సమాజంలో ఏ విధంగా ముందుకు నడవాలో చిన్ననాటి నుండే నేర్పిస్తూ, తనదైన ముద్ర వేసుకుంటూ తన వృత్తి ధర్మంతో పాటు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని, తన జీతం నుండి కొంత భాగాన్ని ప్రతి నెల వెచ్చిస్తూ, పిల్లలుకు,పేద విద్యార్థులకు కావలసినవి అందిస్తూ, సమాజంలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని,ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు కాకుండా,అన్ని పనులు చేయగలరని సమాజంలో ప్రభుత్వ ఉపాధ్యాయుని గౌరవాన్ని రోజుకు పెంచుతున్నాడు.

**టీచర్ గోపీనాథ్ మాట్లాడుతూ**

గూడూరు మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, ప్రధానోపా ధ్యాయులు సుమలత కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ, మనం కష్టాన్ని నమ్ముకుని మనం అనుకున్నా లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉంటే,ఫలితమనేది దాని అంతట అదే వస్తుందని నేను వచ్చి పోవడానికి కాదు ఇచ్చి పోవడానికి వాక్యాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నానని, ఉపాధ్యాయుడు అనేవారు కేవలం నాలుగు గోడల మధ్యలో పాఠలు బోధించడమే కాకుండా, విలువలతో కూడిన విద్యను అందించాలని,ముఖ్యంగా సమాజంలో వారికి అవగాహన కల్పించాలని,విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే ఉత్తేజపరుస్తూ, వినూత్నమైన రీతులలో పాఠాలు బోధిస్తే పిల్లలు ఆసక్తికరంగా దానిని ఆచరణలో పెడతారని దానివల్ల సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు. నేను భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు అందుకోవాలని అదే లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు.

# మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లాలి



**మంచిర్యాలఎప్టెంబర్05(జనంసాక్షి):** జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రంగా, శాంతి యుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణనాధుని మండపంలో డిసిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లి శాంతి, ఐక్యత తో పండుగ లో నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గా ప్రతి పండుగ ను వేడుక గా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలం తో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళుతున్నామన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మనుబోతుల కొమురయ్య వర్ధంతి



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య,ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా హాజరవగా అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో ఘనంగా వర్ధంతి సభలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుబోతుల కొమురయ్య 1940 సంవత్సరంలో కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కంపెనీ మెయిన్ వర్క్ షాప్ లో ఉద్యోగంలో చేరిన సమయంలో బొగ్గు గని కార్మికుల శ్రమ దోపిడిని చూసి చలించిపోయిన ఆయన ఆనాటి కార్మిక సంఘ నాయకులైన దేవురీ శేషగిరి రావు,మగ్దూం మొయినుద్దీన్,రాజ్ బహదూర్ గౌడ్,కేఎల్ మహేంద్ర సన్నిహితంతో 1942 మే1వ తేదీన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించడంలో వారితోపాటు కొమురయ్య ఉన్నారని అన్నారు.కార్మికుల హక్కులే కాకుండా నిజాం సర్కారుకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడపారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు దాదాపు 44 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఇంటి పేరుని యూనియన్ కొమురయ్యగా కార్మికులతో పిలువబడినారన్నారు.బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని,దేశంలో బొగ్గు పరిశ్రమకు జాతీయకరణ చెందిన తర్వాత 1974లో మొట్టమొదటి జాతీయ బొగ్గు వేతన కమిటీ శాశ్వత సభ్యులుగా ఎన్నికయ్యారు అన్నారు.సింగరేణి కార్మికులకు ఇంక్రిమెంట్లు,బోనస్ లు కోలిండియాలోని విధంగా ఎన్నో హక్కులు సాధించారని కోల్ ఇండియా కంటే అదనంగా సింగరేణి కార్మికులకు రఘునాథ్ రెడ్డి అవార్డు ద్వారా అదనంగా ఒక ఇంక్రిమెంట్ ఇప్పించిన ఘనత,1981లో కార్మికులు తమ ఉద్యోగానికి 2 సంవత్సరాల ముందే రాజీనామా చేస్తే వారసత్వ ఉద్యోగం ఇప్పించిన గణత కొమురయ్యది అన్నారు.బొగ్గు రంగం కు సంబంధించిన కార్మికులకు రేగే కమిటీ,ముజందార్ కమిటీల లో సభ్యుడిగా ఉండి అనేక హక్కులు సాధించారన్నారు.సింగరేణిలో కార్మికులతో సమ్మె చేయించి వృత్తి పన్ను రద్దు చేయించారన్నారు.1990 సంవత్సరంలో దాదాపు 1800 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయించిన ఘనత కొమరయ్యదే అని అన్నారు.1992లో సింగరేణి సంస్థ నష్టాలు వస్తున్నాయని కాయిలా కంపెనీగా సంస్థ మూసి వేసే దశలో ఉంటే కొమురయ్య సింగరేణి వ్యాప్తంగా కార్మికులను చైతన్యపరిచి అధిక ఉత్పత్తి తెప్పించి సంస్థ ఉంటేనే కార్మికులు ఉంటారని సౌకర్యాలు ఉంటాయని కార్మికులను చైతన్య పరిచిన మహానేత కొమరయ్య అన్నారు.కొమురయ్య కృషి వల్ల 1998 నుంచి బొగ్గు గని కార్మికులకు పెన్షన్ లభిస్తుందని అందుకే ఆయనను కార్మికులంతా పెన్షన్ ప్రదాత అంటారన్నారు.భవిష్యత్తులో సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకం అమలు,నూతన బొగ్గు గనుల కోసం,పేర్క్ పై ఐటి మినహాయింపు, మారుపేర్ల సమస్యలపై కొమురయ్య స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొమురయ్య, అడ్డు శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి ఆఫ్రోజ్ ఖాన్,అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో సింగరేణి గజ ఈతగాళ్లు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి నుండి గజ ఈతగాళ్లు నిమజ్జనం సమయంలో ఎలాంటి అవరోధాలు జరగకుండా ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను సింగరేణి తరఫున 14 మంది కలెక్టర్ విజ్ఞప్తి మేరకు భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొవాలని ఆదేశాలు జారీ చేశారు . వీరు జిల్లాలోని గణపురం మహదేవపూర్ మండలం వద్ద జరిగే గణేష్ నిమజ్జనాల వద్ద అందుబాటులో ఉంటూ అసౌకర్యాలు కలగకుండా చూస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే విధంగా వీరి సహకారాలు వినియోగించుకోవాలని కోరుచున్నారు.

## ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి వేడుకలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య వర్ధంతి వేడుకలను భూపాలపల్లి ఏరియా సింగరేణిలో కేటీకే 5 ఇంక్లైన్ లో ఘనంగా నిర్వహించారు. కేటీకే 5 ఇంక్లైన్ అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలు ముఖ్యఅతిథిగా ఆసిఫ్ పాషా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పాల్గొని మాట్లాడుతూ.. ఈ సమాజంలో కొంతమంది నాయకులు కార్మికులకు జీవితాంతం పాటుపడిన వారిలో ప్రథమ స్థానం ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్య దాదాపు 44 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)కి ప్రధాన కార్యదర్శి గా ఉండి యూనియన్ కొమురయ్య గా కార్మికులచే పిలవబడినాడు.బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ,కాంట్రాకికరణ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశారు. మరణించి 29 సంవత్సరాలు గడిచినను సింగరేణి కార్మికుల గుండెల్లో పెన్షన్ ప్రదాత గా నిలిచిన మహనీయుడు మనుబోతుల కొమరయ్య ను సింగరేణి ఉన్నంతకాలం కార్మిక లోకం ఆయన సేవలు మరువదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ టెక్నీషియన్ ఇంచార్జ్,వి. మల్లికార్జున్, నారాయణమూర్తి, ప్రకాష్, కుమారస్వామి, రాజేందర్, తుమ్మలపల్లి శ్రీనివాస్, కొండపల్లి శ్రీను, రాజు, రాంచందర్ , సర్వర్ మియా భీమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూకల్ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 5(జనంసాక్షి)** మండలంలోని జూకల్ ఉన్నత ప్రాథ మిక పాఠశాలలో గురుపూజోత్సవం పూర్వ విద్యార్థి పోలీస్ బాబన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోరుకొప్పుల కావ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులం దరికీ శాలువాలు, మెమొంటోలు లతో సత్కారం చేశారు. గతంలో ఈ పాఠశాలలో సేవలందించిన రోకుల సంపత్, బండి రాజమౌళి, మహ మ్మద్ ఉస్మాన్ ఆలీ లను ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి సత్కరించడం సభలో విశేషంగా నిలిచి ంది .అనంతరం పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు గిరగాని కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదినోత్సవాన్ని గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నామని తెలి పారు. ప్రపంచంలోని అన్ని వృత్తుల్లోకెల్లా అత్యుత్తమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, నవ సమాజ నిర్మాణానికి క్రియాశీల భూమికకు ఉపాధ్యాయు లు గురుతర బాధ్యత కలిగి ఉన్నారని, ఎంతోమంది మహనీయుల జీవిత సత్యాలు బోధించి ఉన్నత విలువలను అనుసరించి వారి ఆశ సాధనకు తోడ్పాటు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, మేదిరి సునిల్ ,చాడ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ హై స్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం

- గురువు లేకుండా జ్ఞానం అసాధ్యం
- చైర్మన్ నాగన బోయిన రవి



**గణపురం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** గణపురంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో గురుపూజోత్సవ వేడుకలు గురువారం నాడు అట్టహాసంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం పూలతో అలం కరించి విద్యార్థులు గురువులకు పాదపూజ చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ నాగనబో యిన రవి మాట్లాడుతూ గురువు లేకుండా విద్య సాధ్యం కాదు గురువుల మార్గదర్శకత్వంలోనే విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడు తుందని అన్నారు. కావున విద్యార్థులు ఎల్లప్పుడూ గురువులను గౌరవించి, బోధనలను ఆచరించాలి" అని అన్నారు. కరస్పాం డెంట్ పోతు గంటి శశిధరచారి మాట్లాడుతూ గురువుల కృషి, త్యాగం ఎల్లప్పుడూ తగ్గదనిని సన్మానించడం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. ప్రిన్సిపాల్ స్వప్న చారి ఓవరాల్ ఇంచార్జి స్వా మి సార్ విద్యార్థుల క్రమశిక్షణ, కృతజ్ఞత భావం పై ప్రత్యే కంగా ప్రసంగిం చారు. అనంతరం గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానిం చారు.

## జిఎస్టి తగ్గింపు పట్ల బిజెపి శ్రేణులు హర్షం



**చిట్యాల సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాలు ఉపయోగించే నిత్యావసర వస్తువులపై జిఎస్టి తగ్గించడంపై నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులతో మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధి ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విప్లవాత్మక పన్ను సంస్కరనలు చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ఆగస్టు 15న స్వతంత్ర దినోత్సవ ప్రసంగంలో సూచనప్రాయంగా జీఎస్టీ సంస్థల గురించి మాట్లాడడం జరిగింది. ప్రజలు ఊహించిన దానికంటే గొప్పగా జీఎస్టీ పన్ను తగ్గింపులు తీసుకువచ్చిందని, దేశంలో తయారీ రంగాన్ని వ్యవసాయ రంగాన్ని, నిర్మాణ రంగాలను బలపరిచే లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ పన్ను సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి దోహద పడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయ కులు చెక్క నరసయ్య ,గజనాల రవీందర్, మార్తా అశోక్ ,పెరుమాండ్ల రాజు, అనుప మహేష్, చింతల రాజేందర్,సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం చేసిన ఎమ్మెల్యే కూతురు



**నర్సంపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి తన నివాసం హనుమకొండలో గణనాథుడి నిమజ్జనం ఘనంగా .9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి శుక్రవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కుమార్తె అనన్య రెడ్డి చేతుల మీదుగా పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న చెరువులో నిమ జ్జనం చేశారు. గణనాథుడికి ఎమ్మెల్యే దంపతులు వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని గణనాథుడిని వేడుకున్నారు.

## తోట వెంకన్న పార్ధవదేహానికి నివాళులర్పించిన పర్వతగిరి మాజీ సర్పంచ్

**పర్వతగిరి సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురు గల ఆర్ ఆర్ పాన్ షాప్ యజమాని తోట వెంకన్న మరణించగా. వారి పార్థవదేహానికి పూలమాల అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు వీరితో మాజీ లిఎంపిటిసి మాడుగుల రాజులి , మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్ , మండల నాయకులు రంగు కుమార్ గౌడ్ ( ఫెర్టిలైజర్ ) చీదురు తిరుపతి, వెంకటేశ్వర్లు,నీరటి సంపత్, చిన్నపెల్లి దేవేందర్, బొట్ల శ్రీకాంత్ సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ ఉన్నారు..

## సమాజ సేవకుడు జజ్జంకి ప్రభాకర్ సన్మానం



**నర్సంపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణానికి చెందిన గతంలో కాకతీయ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, సామాజిక సేవకులు అయిన "జజ్జంకి ప్రభాకర్" ను "ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా స్థానిక విజ్ డమ్ పాఠశాల యాజమాన్యం మరియు మదర్స్ ల్యాండ్ పాఠశాల యాజ మాన్యం బాలల హక్కుల పరి రక్షణ, బాలల సమస్యల పరి ష్కారం కొరకు చేస్తున్న కృషికి గుర్తుగా శాలువా, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు "జజ్జంకి ప్రభాకర్" మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో విజ్డమ్ పాఠశాల నిర్వా హకులు జావిద్, మదర్స్ల్యాండ్ పాఠశాల నిర్వాహకులు పాశికంటి రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది , పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కాసిపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని దేవాపూర్ డీఏవీ పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధి,కారి ముక్త వరం వెంకటేశ్వర స్వామి హాజరై సన్మానాన్ని స్వీకరించి అనంతరం మాట్లాడారు. ఎటువంటి బేధాలు లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎల్లవేళలా ఉండిపోతుందన్నారు. ఉపాధ్యాయుల మంచి సేవలతో విద్యార్థులు మంచి మార్గంలో నడుస్తారన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరారంటే అది కేవలం ఉపాధ్యాయుల కృషితోనేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ ప్రోత్సహిస్తూ సన్మానించడం పట్ల లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ మాట్లాడారు. సమాజాన్ని తీర్చి దిద్దడంలో, సమాజంలో క్రమ శిక్షణ నేర్పించి ఎలా ఉండాలో నేర్పించేది ఉపాధ్యాయులేనన్నారు. వారిని ఎన్నటికీ మర్చిపోలేమని, వారిని తమ వంతుగా ప్రోత్సహించాలనే నేపథ్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది సన్మానం చేయడం జరుగుతుందన్నారు. టీచర్ వ్యవస్థ లేకుంటే అసలు ఏ వ్యవస్థ లేదన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ కు సేవలు అందించిన కాసిపేట మండల జర్నలిస్టులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో డీఏవీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, లయన్స్ క్లబ్ పీఎస్టీ ఫోరం చైర్ పర్సన్ గొంది వెంకటరమణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మడావి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఊటూరి సాయి కుమార్, కోశాధికారి నిఖిల్ రెడ్డి, ప్రసాద్, నామసాని రాజు, మాజీ సర్పంచ్ మడావి విజయ లక్ష్మీ, కుష్బూ దేవి, సునీతా దేవి, డీఏవీ స్కూల్ ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలో మిలాద్ ఉన్ నబీ

## ప్రత్యేక రక్తదాన శిబిరం



**ఆదిలాబాద్ ప్రతినిధి . (జనంసాక్షి):** మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పుత్లీబౌలి షాదీ ఖానా లో భారీ మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహి ంచారు. మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు, సామాజిక, వివిధ కార్యక్ర మాలతో ఈ శిబిరం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆది లాబాద్ జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ ఫ్రీలా న్స్ జర్నలిస్ట్ ఫిరోజ్ ఖాన్ పాల్గొని సామాజిక సేవలో స్ఫూర్తిదా యక స్ఫూర్తిని చాటారు. అధికారులు, ప్రముఖ వ్యక్తులు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, మైనార్టీ సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, రక్తదానానికి విశేష ప్రోత్సాహం కలిగించారు. ఈ సందర్భంగా పిరోజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం రక్తదానానికి మాత్రమే కాకుండా, సమాజంలో సామాజిక సేవ, మత ఐక్యత, సామాజిక ఐక్యతను చాటడంలో ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని ఆయన తెలిపారు.

# ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్ ఆధ్వర్యంలో వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు, గెల్లి రాజలింగు, గెల్లి జయరాం, తొంగల మల్లేష్, అన్వర్ ఖాన్, వాజీద్, నయీం, నాజీమోద్దీన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే రాజయ్య క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిశీల కుడు,జఫర్గడ్ మండల ఇన్చార్జ్ పసునూరి మహేందర్ రెడ్డిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్య మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. మహేందర్ రెడ్డి స్వతహాగా గణితశాస్త్ర లెక్చరర్ గా, కాలేజీ ప్రిన్సిపాల్ గా, కాలేజ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న సందర్భంగా మహేందర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఉపాధ్యా య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారిని శాలువాతో సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాటికొండ రాజయ్య, జెడ్పి స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మరపాక రవి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి అనంతపురం కమలేష్, మండల నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## చిత్రపటానికి పాలాభిషేకం



**గణపురం ,సెప్టెంబర్0 5 (జనంసాక్షి):** బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం పాలభిషేకం చేశారు. పాలాభిషేకం అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి నవీన్ రావు మాట్లాడుతూ జీఎస్టీ పన్నురెట్లను భారీగా తగ్గించడం స్వతంత్ర భారతంలో వచ్చిన విప్లవాత్మక పన్ను సంస్కరణలు నిత్యవసరాలు ఆహార పదార్థాలపై పన్ను 18% నుంచి 5%0% తగ్గింపు వ్యవసాయంత్రాలు (స్పే పార్ట్స్) ఎరువులపై 18% 12% నుంచి 5% కి తగ్గింపు ఆరోగ్య భీమా జీవిత బీమా ప్రీమియంపై పన్ను 18% నుండి 0%కి తగ్గింపు దేశ ప్రజలకు దసరా దీపావళి కానుకగా సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నందుకు ప్రధా న మంత్రి నరేంద్రమోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, బీజేవైఎం కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి,నాయకులు బిల్ల దేవేందర్, మండల రాజు, అక్షయ్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**బచ్చన్నపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువు లపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల శాఖ బిజెపి అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సి ల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటులో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి ఉంటారని, నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని అనుభవించి వచ్చారని పేదల కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోడీ ముందు ఉంటారని అన్నారు .ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్య దర్శి మిన్నెలాపురం జలంధర్, సీనియర్ నాయ కులు కూరల వెంకటరెడ్డి, దొంతల చంద్రమౌళి, చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, ఉపాధ్యక్షుడు బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్,"పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం చేపట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి హాజరై అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. ఈసందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు, ఎస్సై రాకేష్, సీనియర్ నాయకులు నయిం, రొడ్డ శ్యామ్, పీక లక్ష్మణ్, అబ్దుల్ జబల్, ఖాజా పాషా, ఆసిఫ్, షకీల్, ఇలియాజ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన రాధారపు సునిత




**నర్సంపేట. సెప్టెంబర్ 5 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణానికి చెందిన రాధారపు కొమరయ్య,సరోజన దంపతుల పుత్రిక అయిన రాధారపు సునీత మేడం, 2008 డీఎస్సీ ద్వారా నియమితులై,వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా ప్రతిభావంతమైన సేవలు అందిస్తున్నారు.సునీత మేడం ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక బోధన పద్ధతులు అవలంబిస్తూ, విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా బోధించడం ద్వారా అనేకమంది విద్యార్థుల విద్యార్హతను పెంపొందించారు.ఆమె విజయయాత్రలో భర్త ప్రవీణ్ ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల మద్దతు అమూల్యమైనవి. విద్యారంగంలో విశిష్ట కృషి రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఐదు సార్లు పరిశోధనా పత్రాలు సమర్పించి తన ప్రతిభను చాటుకున్నారు.కరోనా మహమ్మారి సమయంలో విద్యార్థుల విద్యా నష్టాన్ని నివారించడానికి యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆన్‌లైన్ బోధన చేసి విద్యార్థులకు అండగా నిలిచారు.జిల్లాస్థాయి సైన్స్ ఫేర్స్,నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ఎన్ సి ఎస్ , సైన్స్ స్కిట్స్ వంటి పోటీలలో విద్యార్థులను పాల్గొనేటట్లు ప్రోత్సహించి, పలుమార్లు ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధింపజేశారు. ఆదిలాబాద్, నిర్మల్, రంగారెడ్డి జిల్లాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్స్ లోఎంపికైగర్వకా రణమయ్యారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిస్వార్థ కృషివిద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకునేల,సృజనాత్మకతను పెంపొందించుకునేలా అనేక కార్యక్రమాలు చేపట్టిన సునీత మేడం ,తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారు.2025 సంవత్సరానికి గాను అవార్డు లభించడం కృషికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపు.ఈ అవార్డు నర్సంపేట ప్రాంతానికి, మహబూబాబాద్ జిల్లాకు గర్వకారణం. అన్నారు

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని చాటుకోవాలి

### బి. రాజా మహేంద్ర నాయక్ డీసీపీ, జనగామ



**సెప్టెంబర్ 5 (జనం సాక్షి)** హిందువులుగా పుట్టిన ప్రతి ఒక్కరు భక్తి భవాని చాటుకావాలని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద భరతనాట్యాలు, శివరామకృష్ణ భజన మండలి భక్తులు చేసిన భజన కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వినాయక మండప నిర్వహక కమిటీలు, కాలనీవాసులు విద్యార్థులు పాల్గొన్నారు.జనగామ జిల్లా అంబేద్కర్ నగర్‌లో టీం యువశక్తి వారియర్స్ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న (మట్టి) గణపతి నవరాత్రి మహొత్సవాలలో భాగంగా, ఈ రోజు అర్చకులు మయోజు ప్రవీణ్ ఆచార్యులు మరియు అర్చక బృందం సమక్షంలో లక్ష్మీ గణపతి హొమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కన్నుల పండువగా పలు కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బి. రాజా మహేంద్ర నాయక్, డీసీపీ, జనగామ పందిరి చేతన్ నితిన్, ఏసీపీ, జనగామ సుహాసిని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (డీఆర్వో)విశేషంగా విచ్చేసి, కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. కార్యక్రమాన్ని టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్ (సీసీ టు అడిషనల్ కలెక్టర్), కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్, కాసుల విజయ్ దేశ్ సమన్వయించారు. అలాగే వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, తిరువాయిపాడి అండాలు, తూముగంటి రాజేష్, వలబోజు సురేందర్ మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులు:జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 05(జనంసాక్షి).**క్రీస్తు శేషులు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మరియు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి" అని పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయము, విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి" అని అన్నారు.అనంతరం ములుగు జిల్లా లో 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి కార్యదర్శి ఇ సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుళ్లపెల్లి సాంబయ్య, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియు జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిరునవ్వు దంత వైద్యశాలని ప్రారంభించిన

### ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 05(జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అత్యధిక వైద్య సదుపాయాలతో, ఆధునిక టెక్నాలజీ కలిగిన పరికరాలతో, మంచి వైద్య నైపుణ్యం కలిగిన దంత వైద్యులు డాక్టర్ సుమంత్ కన్న మంగళంపల్లి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమా మురళి నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు డాక్టర్ వివేక్, ప్రముఖ చిత్రకారుడు మంగళంపల్లి కన్న, టిఆర్ఎస్ యువ నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ బానోత్ నెహ్రూ రాథోడ్, టీఎన్జీవో ప్రెసిడెంట్ వడ్డేబోయిన శ్రీనివాస్ పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇన్ని దంత వైద్యశాలలు ఉన్న చిరునవ్వు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రారంభం మహబూబాబాద్ జిల్లా వాసులకు ఎంతో శుభప్రదంగా, ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కాలేరు సత్యనారాయణ, డాక్టర్ జగదీష్, డాక్టర్ వినీల్ రెడ్డి, మంగళంపల్లి సూరమ్మ, డాక్టర్ సందీప్తి, జూలకంటి సీతారాం రెడ్డి, బానోత్ సిద్దు నాయక్, పుచ్చకాయల స్నేహితులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ స్లాబ్ లతో

### వ్యాపారం సులభతరం

**ఖానాపూర్ సెప్టెంబర్ 05 (జనం సాక్షి)** జీఎస్టీ స్లాబ్ ల హేతుబద్ధీకరణతో వ్యాపారం సులభతరమైందని బిజెపి శ్రేణులు అన్నారు. శుక్రవారం తెలంగాణ తల్లి చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైన జీఎస్టీ స్లాబులు దేశమంతా హర్షిస్తున్నారని స్పష్టం చేశారు. స్వదేశీ పెట్టుబడులు పెరిగి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడే అవకాశం ఎంతో ఉందని జిఎస్టి స్లాబ్ ల వల్ల ప్రతి ఒక్కరు లబ్ధి చేకూరే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఉపేందర్, పట్టణ శాఖ అధ్యక్షుడు కీర్తి మనోజ్, నాయకులు రవీందర్ రెడ్డి, సంతోష్, నారాయణ, శ్రీనివాస్, తిరుమల గిరి, స్వామి, అనిల్ రావు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్రమోడీకి చిత్రపటానికి క్షీరాభిషేకం

### బీజేపీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు



**గూడూరు,సెప్టెంబర్05(జనంసాక్షి):** ప్రభుత్వం దేశ ప్రజలకు దసరా,దీపావళి కానుకగా కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టి 2.0,అమలు చేయడం దేశ ప్రజలకు సంతోషాకరమణి బీజేపీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు అన్నారు .శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ జీఎస్టి 2.0తగ్గడం వలన సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలలో నిత్యావసర వస్తువులు ఆరోగ్య భీమా సదుపాయం లభిస్తాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మేరెడ్డి సురేందర్,రాంబాబు నాయక్,మెరుగు మల్లయ్య,నల్లగొండ అనిల్,సమ్మెట సుధాకర్, పడాల నాగరాజు,చెల్పూరిశ్రీశైలం,చెల్పూరిసాయిబాబా, రాజు,నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సాగిన వినాయక నిమజ్జనం

**సెప్టెంబర్05(జ నంసాక్షి):** తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపయ్య నేడు గంగమ్మ ఒడికి బయలుదేరుతున్నాడు, ప్రగతి యూత్ ఆధ్వర్యంలో గణనాధుని లడ్డు ఈరోజు వేలంపాట వేయడం జరిగినది వేలంపాటలో సుంకరి రాజు గారు 10.016 రూపాయలతో వేలంపాట దక్కించుకున్నాడు ప్రగతి యూత్ ఆధ్వర్యంలోగడప గడప కు పూజలందుకొని ఊరంత చిన్న,పెద్ద ఆనందంలో నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొలిచి,పల్లెటూర్ల పదజాలంతో గణేష్ మహరాజ్ కి జై అనే నినాదం డప్పు చప్పులతో నృత్యం తో ఆకట్టుకున్న గౌస్ పల్లి వినాయక నిమజ్జనం. ప్రగతి యూత్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినా రతం లో ఘనంగా నిమజ్జనం చేశారు.

## ఉత్తమ మండల విద్యాధికారిగా వెంకటేశ్వర్లు



**వాజేడు,సెప్టెంబర్5(జనం సాక్షి):** భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవం సందర్భంగా వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎంపిక చేశారు. అదేవిధంగా వాజేడు నాగారం పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ఉత్తమ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. వీరికి కలెక్టర్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అం దజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రజిత అశోక్

### 25 ఏళ్ల విద్యాసేవకు గౌరవం



**భీమదేవరపల్లి సెప్టెంబర్:05(జనం సాక్షి)** గురుపూజోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన సిలోయం స్కూల్ డైరెక్టర్ రజిత అశోక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం విశేషం. గత 25 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులలో విద్యాబోధనలో క్రమశిక్షణలో వ్యక్తిత్వ వికాసంలో సాంస్కృతిక విలువల పెంపొందింపులో విశేష కృషి చేశారు. అనేక మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె పాత్ర అమూల్యమని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు మేధావులు స్నేహితులు,గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి ట్రస్మ ప్రతినిధులు కాశిరెడ్డి ఆదిరెడ్డి,దస్తరి ఉమామహేశ్వర్,బేరే యాదగిరి,చెప్యాల గోపాల్ రెడ్డి,పైడిపల్లి రమేష్,కొండబత్తిని మల్లేశం, సురేష్ తదితరులు రజిత అశోక్ అభినందించారు.

## బోసిపోయిన ఆలయ పరిసరాలు



**కాళేశ్వరం , సెప్టెంబర్ 06 , ( జనం సాక్షి).** గణపతి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజు లు పూజలు అందుకునే వినాయకులను గోదావరి నదిలో నిమజ్జనం చేసి నదిలో స్నానం చేసి ఆలయాన్ని దర్శించుకోవడం భక్తులకు ఆనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వినాయక విగ్రహాలను భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద గోదావరిలో నిమజ్జనం చేసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకునేవారు. అయితే అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం తర్వాత నిమజ్జనానికి వచ్చే వినాయక విగ్రహాలను అంతర్ రాష్ట్ర వంతెన పైకి తరలించి అక్కడ ఏర్పాటుచేసిన వేదిక పైనుండి వినాయక విగ్రహాలను నీటిలోనికి నిమజ్జనం చేస్తున్నారు. దీని పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వినాయక విగ్రహాలను వంతెన పై నుండి నీటిలోనికి నెట్టి వేయకుండా క్రేన్ ద్వారా విగ్రహాలను నీటి ఉపరితలం వరకు తీసుకెళ్లి నీటిలో కలపాలని సూచిస్తున్నారు. అయితే నదీ ప్రవాహం అధికంగా ఉండడంతో క్రేన్ ద్వారా నీటి వద్దకు వెళ్లడం అసాధ్యమని అందుకే ప్రత్యామ్నాయంగా వేదిక పైనుంచి విగ్రహాలను నీటిలోనికి నిమజ్జనం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నిమజ్జనం తర్వాత నదిలో స్నానమాచరించి ఆలయ దర్శనం చేసుకుంటారు. దీనితో ఆలయ అధికారులు ఆలయాన్ని రాత్రి వేళల్లో కూడా తెరిచి ఉంచి భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తున్నారు. గోదావరి నిమజ్జనానికి వినాయకులతో వచ్చే భక్తులతో గ్రామం సందడిగా ఉండేది. పలు చిరు వ్యాపారులు రాత్రంతా కొబ్బరికాయలు, తినుబండారాలు అమ్ముతూ తమ జీవనం సాగించేవారు. ఇప్పుడు అంతర్ రాష్ట్ర వంతెన వద్ద నుండి విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా తమకు ఉపాధి కరువు అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 05(జనంసాక్షి).** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. బండారుపల్లి మోడల్ స్కూల్ తెలుగు పిజిటి ఉపాధ్యాయులు సముద్రాల కుమారస్వామి కి వారి యొక్క అంకితభావంతో కూడిన బోధన మరియు సహా పాఠ్య కార్యక్రమాలలో చూపిన ప్రతిభకు గాను ములుగు జిల్లా విద్యాశాఖ వారు సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



# వైభవంగా గణనాథుని నిమజ్జన వేడుకలు



**కాళేశ్వరం , సెప్టెంబర్ 06 ,( జనం సాక్షి).** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరి నదిలో శుక్రవారం గణనాథుని నిమజ్జనం వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి .ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరా బాద్, రంగారెడ్డి,నల్గొండ తదితర సుదూర ప్రాంతాల నుండి వందలాదిగా తరలి వచ్చే వినాయక విగ్రహాలను కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరిలో భక్తులు 'గణపతి పప్పా మోరియా'అంటూ భక్తిశ్రద్ధలు చాటుకొని నిమజ్జనం చేస్తున్నారు. అంతర్ రాష్ట్ర వంతెన గోదావరి నదిలో నిమజ్జనం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం రాత్రి అంతర్ రాష్ట్రవంతెన వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గోదావరిలో నిమజ్జనం వేడుకలకు శుక్రవారం సాయంత్రం వరకు అరకొరగా చేరుకున్న వినాయక విగ్రహాల తరలింపు రాత్రి వేళల్లో వివిధ సుదూర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వినాయకులను తరలించి తెల్లవార్లు వినాయకుని నిమజ్జనం వేడుకలు నిర్వహిస్తున్నారు. నిమజ్జనం ప్రదేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మకాం వేసి నిమజ్జనం వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. రాత్రి 8 గంటల నుండి తెల్లవార్లు భారీ సంఖ్యలో వినాయక నిమజ్జనానికి తరలివచ్చే వాహనాలకు కాళేశ్వరం నుండి అంతర్ రాష్ట్ర వంతెన గోదావరి నిమజ్జన ప్రదేశం వరకు గల జాతీయ రహదారి పొడుగునా వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా నిమజ్జనం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఐదుగురు సిఐలు,పది మంది ఎస్ఐలు,250 పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి నిమజ్జనం వేడుకలు సజావుగా సాగేందుకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు .అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరి నిమజ్జనం ప్రదేశంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు వేదిక పై నుండి స్థానిక గంగపుత్రుల జాలర్ల బృందం ఆధ్వర్యంలో భారీ క్రేన్ల సహాయంతో వినాయక విగ్రహాలను గోదావరి ప్రవాహంలో జార విడిచి వినాయక గావిస్తున్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేక హైమాస్ విద్యుత్ కాంతుల మధ్య రాత్రిళ్ళు నిమజ్జనం వేడుకలు కొనసాగుతున్నాయి.

## ఆశా వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 05(జనంసాక్షి).** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ములుగు జిల్లా మూడవ మహాసభలో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్ సమక్షంలో జరిగింది. అధ్యక్షులు మాడే శ్రావ్య, ప్రధాన కార్యదర్శి రత్న నీలాదేవి, కోశాధికారి ప్రభావతి,ఉపాధ్యక్షులు చుంచు మంజుల, పాప, సంధ్య, బోగ్గం సరిత, నాగమణి, సహాయ కార్యదర్శి లు సుధ, నాగమణి, సరిత, వెంకట రమణ, భాగ్య, కమిటీ సభ్యులు మాధవి, గుండేబోయిన రమాదేవి, రాజ్య లక్ష్మి, రాధ, రజిత, దేవి, నళిని, కుమారి, సుగుణ, పూర్ణ, కాక రాణి, రమాదేవి, ఖాసింబి, చంద్రకళ, రజినీ, కవిత, జానకి, జ్యోతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## దేశ ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 5(జనం సాక్షి ):** -మండల కేంద్రం లోఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు రామేళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రామేళ్ల రాజశేఖర్ మాట్లాడు తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం అనేక నిత్యావసర వస్తువులు సిమెంట్, టివి, ఇన్సూరెన్స్ మెడిసన్, జి ఎస్టీ శాతన్ని తగ్గించి ప్రజలు సంతోషం గా జీవించే విదంగా నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దేశంలో ప్రజలు అంత హార్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి సాదనపల్లి విజయ్ కుమార్, తోట సతీష్, చిట్టం ఈశ్వర్ రావు, నోములశ్రీ కిషన్, కోకిల శ్రీను, మహిళా మోర్చా నాయకురాలు అంకాళ దుర్గ, కుంజ నరేంద్ర, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయకుల శోభాయాత్ర



**పాలకుర్తి, సెప్టెంబర్ 05(జనం సాక్షి)** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 134 వినాయకుల నిమజ్జనం శోభాయాత్ర శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని తోపాటు, గుడివాడ చౌరస్తా, గజానన, విఘ్నరాయ శాంతినగర్, హరిజనకాలనీ, గౌడ కాలనీ, బొడ్రాయి కాలనీ, ముదిరాజ్ కాలనీ, జనగాం రోడ్డులో ఏర్పాటు చేసిన గణనాథుల నిమజ్జన ఉత్సవాలు అశేష భక్తజన సందోహం మధ్య జరిగాయి. గుడివాడ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, హరిజన కాలనీ, బొడ్రాయి. గ్రామ పంచాయతీ మీదుగా కోనమ్మ కుంట వరక శోభాయాత్ర సాఫీగా సాగగా, దారి పోడవునా భజనలు, డీజే భక్తి పాటలు, కోలాటాలు, డప్పు మేళాలతో యువకులు రంగులను చల్లుకుంటూ అత్యంత శోభాయమానంగా వేడుకలు కొనసాగాయి. గుడివాడ చౌరస్తా గణనాథుని శోభాయాత్రలో కళాకారుల చిన్నారులు, యువకులు కేరింతలు కొడుతూ డ్యాన్సులు చేశారు. వినాయకుల నిమజ్జానికి సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సై దూలం పవన్కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు కోనమ్మ కుంట వద్ద వినాయకులను నిమజ్జనం చేసేందుకు క్రేన్ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీరెడ్డి నేతృత్వంలో నిమజ్జనం చేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నరేందర్ రావు

**ఖానాపూర్ రూరల్ 5 సెప్టెంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనగిరి గంగాధర్ కు గురుపూజోస్సవం సందర్భంగా తెలంగాణా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా చేతుల మీదుగా ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయునిగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మస్కాపూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం బోనగిరి గంగాధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాపునగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాదావత్ రాజేందర్

- వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాటోతు బాలు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలి
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** బాపునగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాదావత్ రాజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. మండలంలోని బాపునగర్ గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాపునగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాదావత్ రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాటోతు బాలు, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాజుతో పాటు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసి సత్తా చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు ఈర్య నాయక్, కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, మాజీ ఎంపిటిసి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మండల కోఆప్షన్ సభ్యులు ... ఖాజీ, రాం చందర్, శంకరం తండా గ్రామ అధ్యక్షులు హనుమా నాయక్, పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన మేయర్

- చరవాణి ద్వారా నిర్వహణ తీరు ను అడిగి తెలుసుకున్న మేయర్



**వరంగల్ ఎంజిఎం, సెప్టెంబర్ 5(జనంసాక్షి):** గణేష్ నిమజ్జన ప్రాంతాలతో పాటు శోభాయాత్రకు సంబంధించి దృశ్యాలను నిమజ్జన తీరును బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) నుండి శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి పర్యవేక్షించారు. ఈ సందర్భం గా మేయర్ సిసి కెమెరా ఫుటేజీ లను పరిశీలించి నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రత్యేకం గా నియమించిన నోడల్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకొని అక్కడ కొనసాగుతున్న నిమజ్జన తీరు ఏర్పాట్లను నిర్వహణ తీరును అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు మేయర్ తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జిఎస్ ఈ మహేందర్, ఈ మాధవిలతో, ఈ కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

# పెనుగోలు కాలనీలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

## – ఎమ్మెల్యే చొరవతో నిధులు 4 లక్షలు మంజూరు.



**ములుగు సెప్టెంబర్ 5 వాజేడు (జనంసాక్షి):** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గిరిజనుల సమస్యను స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆ గ్రామంలో 25 పోలు విద్యుత్ వైర్లు అమర్చడానికి సుమారు 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన నిధులతో శుక్రవారం వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆ సమస్య పరిష్కారం కోసం పోల్లను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లాడ ఆదినారాయణ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు సీతా రామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ యలం రామకృష్ణ విద్యుత్ శాఖ ఏఈ హర్షద్ అహ్మ ద్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**ఆత్మకూర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మరణి ంచిన ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్ తల్లి ముద్దెర లక్ష్మి, నామాని నిరంజన్ కుటుంబ సభ్యులను, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పరామర్శించి, త న ప్రగాఢ సానుభూతి తెలిపి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, బూత్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి, నకిన బోయిన రమేష్, గోనే రాజ్ కుమార్, కందికొండ నరే ష్, చెంచు రవి, నామాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే గ్రామాల్లోకి రండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

## పిడుగు రమేష్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** పేద ప్రజలకు సంక్షేమ పథ కాలు అందించడంలో దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని జనగామ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో పేదలకు రెండు వందల యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ. 500 రూపాయలకు గ్యాస్ బండ. మహిళలకు ఉచిత బస్సు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ. రాజీవ్ యువశక్తి. ఇందిరమ్మ ఇల్లు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన గత డైనమిక్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఆలో చనలేని అవివేక ప్రతిపక్ష నాయకులు అర్థం చేసుకోలేకపోతున్నారని ఎద్దే వ చేశారు. బిఆర్ఎస్ నాయకులు దమ్ముంటే గ్రామాల్లోకి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందో చూపిస్తామని అన్నారు.

# ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం వద్ద ఫ్లోట్ ఏర్పాటు

## సరస్సు వద్దే తయారుచేసిన సిబ్బంది



**గణపురం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** మొట్టమొదటిసారి గణపసముద్రం సరసు వద్ద గణపతుల నిమజ్జనోత్సవానికి ఇరిగేషన్ శాఖ భూపాలపల్లి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవతో రూ 35 వేలతో ఫ్లోట్ వెదురు బొంగులు ఇనుప డ్రమ్ములతో ఏర్పాటు చేశారు. చెరువు లోతు తక్కువగా ఉండడంతో విగ్రహాలను లోపలికి తీసుకెళ్లడం కష్టంగా మారడంతో వరంగల్ నుండి ప్రత్యేకంగా ఫ్లోట్ ను తయారు చేసే సిబ్బందిని రప్పించి సరస్సు వద్ద తయారు చేయించారు. ఐబి డిఈఈ వరుణ్, ఏఈ శ్రీనివాసుల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లోట్ న్ తయారు చేయించారు. దీంతో భారీ విగ్రహాలు కూడా క్రేన్ సాయంతో ఫ్లోట్ పై పెట్టి సరస్సు లోపల నిమజ్జనం చేశారు.

# కాగజ్ నగర్ డిఎస్పీగా వహీదుద్దీన్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కొమరం భీం ఆసి ఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా వహీదుద్దీన్ నియమి తులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రామానుజం కు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ రావడం జరిగింది. దీంతో ఇక్కడ డిఎస్పీగా విధులు నిర్వహించేందుకు హైదరాబాదులో రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ విభాగంలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న వహీదుద్దీన్‌కు బాధ్యతలు అప్పగించారు. 3 రోజుల్లో రామానుజ కు అడిషనల్ ఎస్పి గా పోస్టింగ్ మంజూరు కానట్లు సమాచారం. ఈ మేరకు రామానుజం పోలీస్ డైరెక్ట ఆఫ్ జనరల్‌కు వివరాలు సమర్పించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు

**పర్వతగిరి సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పర్వతగిరి మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి మండలా కేంద్రానికి చెందిన తోట వెంకటేశ్వర్లు (పాన్ షాప్)మృతిచెందగా విషయం తెలుసుకున్న ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించినారు వారి కుమారుడు సాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ఉన్నారు వెంకన్న కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఏబి తండ గ్రామం ఉట్టి తండాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కీర్తిశేషులు భూక్య వీరన్న సంవత్సరిక కార్యక్రమములో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీరన్న కుటుంబానికి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా కునే విధంగా కృషి చేస్తామని శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి బూత్ కన్వీనర్లు బొట్ల కనకరాజు బుధే కుమారస్వామి ఎస్సీ సెల్ నాయకులు బొట్ల వెంకన్న ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్ నాయక్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలి కిషన్ వీరన్న పాల్గొన్నారు .

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

## – ఉప్పరపల్లిలో మహా అన్నదానం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలను అత్యంత వైభోపేతంగా జరుపుకున్నారు. శుక్రవారం రోజు గ్రామాలలోని మసీదులలో ఇమామ్ సాబ్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. , రంజాన్, బందెల్లి, అందె వెంకట రాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజోలు ఉన్నత పాఠశాల పిడికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 05(జనంసాక్షి):** మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి కాశీనాథ్ పిల్లి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్, డిఈఓ,హెచ్‌వీఎంపి దక్షి ణ మూర్తి ఎమ్మెల్సీ రవీందర్ రావు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగాపాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థుల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులు

ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ప్రతిభావంతులుగా మనందరినీ తీర్చిదిద్దీన గురువులను ఈరోజు స్మరించుకోవడం చాలా ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. గతంలో టెక్నాలజీ అంతంత మాత్రంగా ఉండేది ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా పిల్లల అటెండెన్స్ తో పాటు ఉపాధ్యాయుల అటెండెన్స్ కూడా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని, దీనివల్ల పారదర్శకంగా విద్యాబోధన అందించవచ్చని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు ప్రతి స్కూళ్లలో కంప్లైంట్స్ బాక్స్ తో పాటు ఆరోగ్య రక్ష కార్డులను ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండుటకు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ఆధారంగా విద్యార్థుల పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ గౌరవ మర్యాదలు నేర్పేవారు టీచర్లేనని, అలాంటి క్రమశిక్షణ తో విద్య బోధన అందించే టీచర్లను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి వారికి అవార్డులు అందించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. జన్మిఇచ్చిన తల్లిదండ్రులకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో ఉపాధ్యాయులకు అంతకంటే





రెట్టింపు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెరుగుతుందన్నారు. విద్య క్రమశిక్షణ సంస్కారం నేర్పేది గురువులని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్య బోధన జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసురున్నారని తెలిపారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నేడు ఈ స్థానంలో ఉండడానికి కారణం విద్యను అందించిన గురువులేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవిత చరిత్ర మనందరికీ ఆదర్శం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని, ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లో విద్యాభ్యాసం చేసినట్లయితే విద్య పై నమ్మకం కలిగి పిల్లల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెంచుటకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని దీనికి ఉపాధ్యాయ సంఘాలు బాధ్యత వహించాలని కోరారు. అనంతరం వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62 మందిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా పశువుల రవాణా



**చింతలమానేపల్లి సెప్టెంబర్ 5( జనం సాక్షి) :** మండలంలోని గూడెం గ్రామ సమీపంలో పోలీసులు అక్రమ పశువుల రవాణాపై బిగుసుకు పోయారు. గురువారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ ఇస్లావత్ నరేష్ నేతృత్వంలోని పోలీసులు మూడు బొలెరో వాహనాలను ఆపి తనిఖీ చేయగా, వాటిలో 43 పశువులను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు బయటపడింది. మహారాష్ట్ర నుండి జగిత్యాల వైపు అక్రమంగా పశువులను తరలిస్తుండగా ఈ వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో ఆదే బాపురావు, షాయిక్ అసీం, ముక్తార్ బీగ్, నక్క శంకర్, షకీల్ అనే ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మొత్తం 43 పశువుల్లో 9 ఆవులు రవాణా సమయంలో మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతి చెందిన పశువులపై వెటర్నరీ వైద్యులతో పంచనామా నిర్వహించి, వాటి కననం కోసం చింతలమానేపల్లి గ్రామపంచాయతీకి అప్పగించారు. పశువుల అక్రమ రవాణాపై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎస్ఐ నరేష్ స్పష్టం చేశారు.

## గణేష్ ఊరేగింపులు.. అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవాలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 05(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలలో పూజలు అందుకున్న గణనాథ విగ్రహాలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. గురువారం నుంచే కొన్ని గ్రామాల్లో గణనాథుడు గంగమ్మ ఒడికిచేరుకోగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున నిమజ్జనాలు జరిగాయి. భక్తులు వినాయకుడిని సుందరంగా అలంకరించి ఊరేగింపుగా చెరువులవైపు తరలించారు. సాంప్రదాయ వాద్యాల మ్రోగింపులు,యువత ఉత్సాహ నృత్యాలు డప్పుల సవ్వడి గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణం పండుగలా మారింది. చిన్న పిల్లలు రంగురంగుల దుస్తుల్లో పాల్గొనడం విశేషంగా మారింది.

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆదేశాల మేరకు ముల్కనూర్ ఎస్సై ఎం.రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఊరేగింపులు ఎలాంటి అంతరాయం లేకుండా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చెరువుల దగ్గర పోలీసులు,వాలంటీర్లు కాపలా కాస్తూ శాంతి భద్రతలను కాపాడారు.

## పారిశుద్ధ్య కార్మికుడు మహేష్ మృతి బాధాకరం

- మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.
- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ములుగు మండల కేంద్రం మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మహేష్ కు గత ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ మృతి తన మనసును కలచివేసిందని ఆయన ఆవేదన చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, మృతుడు మహేష్ కుటుంబానికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గణేషునికి బాయిజమ్మ ట్రస్ట్ ఘన వీడ్కోలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన గణేషునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ట్రస్టు భవన్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం నిమజ్జన వేడుకలను ప్రారంభించి స్థానిక బెల్లంపల్లి బస్తి చెరువులో నిమజ్జనం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరిల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా ట్రస్టు ఆధ్వర్యంలో గత 9 రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా చివరి రోజైన శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విభిన్నమైన వివిధ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. విగ్రహ దాత నాగరాజును సన్మానించారు.

**నవరాత్రి వేడుకలు విజయవంతం.**

ఈ సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ, తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ సేవకులు, సాయి భక్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి, సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. ట్రస్ట్ వారు దాతలకు, పోలీసు సిబ్బందికి, ప్రభుత్వ ఎలక్ట్రికల్స్ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

**అన్నదానం చేద్దాం రండి.**

ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు, భక్తులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన గ్రంథాలయ చైర్మన్



**కాళేశ్వరం, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని అంతర్ రాష్ట్ర వంతెన వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జనం ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు పర్యవేక్షించారు. ఆయనతో పాటు మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మంగయి లక్మన్, సీతయ్య తదితరులు ఉన్నారు.